దేవాదాయ శాఖ కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే ఎన్ఈఆర్

విశాలాంధ్ర - రణస్థలం : రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ కమిషనర్‌ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు నియోజకవర్గంలో రణస్థలం మండలం కొండములగాం కొండపై నిర్మించ తలపెట్టిన వెంకటేశ్వరస్వామి ఆలయం కోసం, ఎచ్చెర్ల మండలం డి.మత్స్యలేశంలో పెండింగ్‌లో రాములవారి గుడి నిర్మాణం అంశం మరియు నియోజకవర్గంలోని వివిధ ఆలయాలకు సంబందించి దూపదీప నైవేద్యం నకు సంబందించి దరఖాస్తులపై కమిషనర్ దృష్టికి తీసుకొని వెళ్లారు. ఈ అంశాలపై పరిశీలించి త్వరితగతిన పరిష్కారం చేస్తానని ఎమ్మెల్యే కి హామీ ఇచ్చారని తెలిపారు.

పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుంటే.. పోరాటం తప్పదు

సీపీఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు ప్రభుత్వాలు గిట్టుబాటు ధర కల్పించడం లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ప్రభుత్వాల తీరు మారకుంటే పోరాటాలు ఉధృతం చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం వద్ద రైతుల సమస్యలపై సీపీఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో 50 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేస్తామని, అందుకు 6 కొట్ల 70 లక్షల గోనె సంచులు అందుబాటులో ఉంచుతామని చెప్పి ఆచరణలో రాష్ట ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తుందని, కనీసం గోనె సంచులను రైతాంగానికి అందించడంలో తీవ్రంగా విఫలమైందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వకపోతే కూటమి ప్రభుత్వం పతనం తప్పదని హెచ్చరించారు. తేమ శాతం పేరుతోనూ,ధాన్యం రంగు మారిందని, బెద్దలున్నాయని ధాన్యం కొనుగోలు చేయకుండా అనేక కొర్రీలు పెడుతు న్నారన్నారు. కనీసం పంటను ఆరబెట్టుకోవడానికి, తడవకుండా కాపాడుకోవడానికి పట్టాలు కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రం, రైతు సేవ కేంద్రం, రవాణా ఇన్ చార్జిలు, కస్టోడియన్ ఆఫీసర్లు రైస్ మిల్లర్స్ తో కుమ్మక్కై ధాన్యం దళారులకు అమ్ముకునే విధంగా వ్యవహరిస్తున్నరన్నారు. దీంతో 75 కేజీల బస్తాను రూ.1200 అమ్ముకొని బస్తాకు రూ.400 నుంచి 500 వరకు నష్టపోతున్నారని తెలిపారు. ధాన్యంతో పాటు పత్తి కొనుగోలు విషయంలో పీ యం యాప్, సీం యాప్‌ల పేరుతో అనేక ఇబ్బందులు పెడుతున్నారన్నారు. వ్యవసాయ, ఉద్యానవన పంటలతోపాటు ఆక్వా రైతులు పరిస్థితి కూడా దయనీయంగా మారిందనీ, ఎగుమతి, దిగుమతి విధానాలు స్వదేశీ రైతంగంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయన్నారు. దేశ రైతంగానికి నష్టం చేసే విధానాల్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయనీ, దీంతో రైతుల కుటుంబాలు కుదేలు అవుతు న్నాయన్నారు. వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందనీ, రైతాంగ ఆత్మహత్యల పరంపర కొనసాగుతుందనీ ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు నిబంధనలు సడలించి ధాన్యం, మొక్కజొన్న,పత్తి తదితర పంటలను మద్దతు ధరలకే కొనుగోలు చేస్తామని, అరటి రైతులకు న్యాయం చేస్తామని, ఉల్లి పంట రైతులకు హెక్టారకు రూ.50వేలు ఇస్తామని, భూమిలేని ప్రతి కౌలురైతుకు అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20 వేలు అందజేస్తామని అనేక వాగ్దానాలు చేశారు వీటిలో ఏ ఒక్కటీ అమలు జరగలేదన్నారు. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఉన్న ఉచిత పంటల బీమా పథకం ఎత్తివేసి స్వచ్ఛంధ పంటల భీమా పథకాన్ని ప్రవేశపెట్టడంతో భీమా ప్రీమియం భారంగా ఉండటం వలన ఎక్కువ మంది రైతులు బీమా పథకంలో చేరలేక పోయారన్నారు. ప్రక ృతి వైపరీత్యాలు వల్ల పంటలు దెబ్బతిని నష్ట పోయిన రైతులకు బీమా పరిహారం దక్కే అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం, మొక్కజొన్న, పత్తి పంటలను మద్దతు ధరలకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం బోనస్ కలిపి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. భూమి లేని కౌలు రైతులందరికి అన్నదాత సుఖీభవ పథకంతో పాటు బ్యాంకు రుణాలు, వ్యవసాయ, ఉద్యాన తదితర అన్నిరకాల పథకాలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లండ వెంకటరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కొన్న శ్రీనివాస్, సంతోష్, హరికృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కే. సాయికుమార్, పార్టీ నాయకులు అన్నాజీ, భాస్కరరావు, వసంతరావు, గణేష్, కూర్మా రావు తదితరులు పాల్గొన్నారు.

నాయకత్వ సామర్థ్యం పెంపునకే శిక్షణ

విశాలాంధ్ర - ఆమదాలవలస : నాయకత్వ బలోపేతం, మహిళా నాయకుల సామర్థ్యాన్ని పెంపు చేయటమే శిక్షణల ముఖ్య ఉద్దేశమని అని శ్రీనిధి మేనేజర్ ఉదయ్ అన్నారు. మండల సమైక్య కార్యాలయంలో టిఓటి ఆన్ విజన్ బిల్డింగ్ సిఎల్ఎఫ్లెవెల్ డిమానిస్ట్రేషన్ పైన మూడు రోజులపాటు జరిగే శిక్షణను బుధవారం ప్రారంభించి మాట్లాడారు. గ్రామ సంఘాల అధ్యక్షులకు, వివోఏ లకు ముందుగా శిక్షణ అందించమన్నారు. నిర్మాణాత్మక అసమానతలను అధిగమించడానికి, మార్పుల కోసం అవసరమైన వ్యూహాత్మక డిమాండ్లను ఏర్పరచుకుని మహి ళా నాయకులను సన్నద్ధం చేయటానికి ఈ శిక్షణ ఉపకరి స్తాయని ఏపిఎం జి నారాయణరావు అన్నారు. మహిళా సమైక్య సంఘాలలో నాయకత్వాన్ని మేల్కొల్పే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని తెలిపారు. గ్రామస్థాయి ప్రాధాన్యతులను ఏర్పాటు చేసుకొని నాయకత్వాన్ని మేల్కొ ల్పాలని తెలిపారు. తద్వారా ప్రతి మహిళ ఒక పారిశ్రామిక వేత్తగా మారే లక్షణాలు వస్తాయన్నారు. పంచ సూత్రాలు వంటి అవగాహన మీద సంఘాలను ఉద్దేశించే సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలని తద్వారా మహిళల ఆర్థి కంగా బలోపేతం చేసి వీళ్ళ సంఘంలో ఉన్న ప్రతి సంఘంలో ఉన్న కనీసం ఒకరినైనా ఒక యూనిట్ గా ఒక పరిశ్రమగా పెట్టుటకు శిక్షణ అందిస్తున్నారు ఈ ట్రైనింగ్ కు వివోఏలు అధ్యక్షులు అకౌంటెంట్ మరియు సీసీలు ఏపిఎమ్ మండల సమాఖ్య అధ్యక్షులు ఉన్నారు.

బీసీలకు మొదటి ప్రాధాన్యతగా గుర్తించాలి

జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ లోల్ల రాజేష్

విశాలాంధ్ర - కవిటి : జిల్లాలో అధికంగా ఉన్న బీసీ కులాలకు ప్రభుత్వం నుంచి వచ్చే లోన్లు, సహాయ సహకారాలు అందించాలని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ లోల్ల రాజేష్ బి సి కార్పొరేషన్ బీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్.గద్దెమ్మను కోరారు. ఈ మేరకు బుధవారం శ్రీకాకుళం బీసీ భవన్లో ఆదరణ- 3 అవగాహన సదస్సు, అభిప్రాయ సేకరణ కార్యక్రమం చేపట్టారు. బీసీ కార్పొరేషన్ బీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్.గద్దెమ్మ, కొరుకుల చైర్మన్ దామోదర్ రాజు, కళింగ కార్పొరేషన్ చైర్మన్ రోనంకి కృష్ణంనాయుడు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. తఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి,కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ లోల్ల రాజేష్ పాల్గొని మాట్లాడారు. జిల్లాలో అధికంగా ఉన్నవారు బీసీ కులాలు,వెనుక బడిన తరగతులు వారు కూడా బీసీ కులాలకు చెందినవారు కావున మొదటి ప్రాధాన్యతగా గుర్తించి ప్రభుత్వం నుంచి వచ్చే లోన్లు, సహాయ సహకారాలు అందించాలని కోరారు. అలాగే ఈ సమస్యలు బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కో డైరెక్టర్లు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ బార్ల చిన బాబు పాల్గొన్నారు.

గ్రామీణ తారు రోడ్లు నిర్మాణానికి ఎమ్మెల్యే శిరీషా కృషి

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : గ్రామీణ తారురోడ్లు నిర్మాణానికి ఎమ్మెల్యే గౌతు శిరీషా కంకణం కట్టుకున్నారని టీడీపీ మండల అధ్యక్షులు సూరాడ మోహనరావు అన్నారు. బుధవారం రాజంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ 2.23 కోట్ల రూపాయలతో బాతుపురం నుంచి చినరాజాం కాలనీ వరకు సుమారు 4 కిలోమీటర్లు తారురోడ్డు నిర్మాణానికి పంచాయితీ రాజ్ నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే శిరీషాకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్దాన ప్రాంతంలో గ్రామాలను అనుసందానం చేస్తూ కొత్త తారురోడ్లు నిర్మాణాలు చేపట్టడం గౌతు కుటుంబం దూరదృష్టికి నిదర్శనమన్నారు. గత ప్రభుత్వ హయాంలో రహదారులు దుస్థితి దీనావస్థలో ఉండేదన్నారు. ప్రజలు అవసరాలను దృష్టిలో ఉంచుకొని మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని అన్నారు. 4 కోట్లుతో పూడిలంక వంతెన, రాకాసి గెడ్డ వంతెన, నువ్వలరేవు వంతెనతో పాటు బెండి తారురోడ్డుతో పాటు 24 తారురోడ్లు మంజూరై నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలలో గౌతు శిరీషా తనదైన ముద్ర వేశారని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోతనపల్లి సాంబమూర్తి, టీడీపీ నాయకులు బి.శశిభూషణ, బుంగ ప్రసాద్, రాపాక శాంతమూర్తి, అంబటి రామకృష్ణల, దుర్గారావు, మురిపింటి నారాయణ, సోమేశ్వరరావులు పాల్గొన్నారు.

కంటి ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : కంటి ఆరోగ్యంపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఉద్దానం అభ్యుదయ సేవా సమితి అధ్యక్షుడు తామాడల లక్ష్మణరావు అన్నారు. బుధవారం దేవునల్తాడ సచివాలయంలో ఉద్దానం అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ వైద్య బృందం ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి ఆరోగ్యం దెబ్బ తింటే సర్వం శూన్యమని అన్నారు. కంటి చూపు మెరుగు పడేలా మిటమిన్స్ పుష్కలంగా లభించే ఆహార పదార్థాలను తీసుకోవాలని అన్నారు. శిబిరంలో కంటి డాక్టర్ కావ్య, పారామెడికల్ అధికారి మల్లికార్జున, వనజాక్షి సేవలు అందించారు. ఈ శిబిరంలో 90 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 20 మందిని కంటి శాస్త్ర చికిత్సలు కోసం రీఫర్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు తులే అప్పోజి, విజయ, పంచాయితీ కార్యదర్శి కామరాజు, మండల మహేష్, దండుపాటి పవన్‌కుమార్, బొడ్డు బాబూరావులు పాల్గొన్నారు.

పేదలకు బాసటగా సీఎం సహాయ నిధి

విశాలాంధ్ర - సోంపేట : పేద కుటుంబాలకు చెందిన అనేకమంది అనారోగ్య బాధితులకు ముఖ్య మంత్రి సహాయనిధి ఎంతో బాసటగా నిలుస్తుందని ప్రభుత్వ విప్, ఇచ్చాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాలం అశోక్ అన్నారు. పలువురు బాధితులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఇందులో భాగంగా కంచిలి మండలం మఠం సరియాపల్లి గ్రామానికి చెందిన జామి గణేష్ తీవ్ర అనారోగ్య సమస్యతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఈ పథకానికి దరఖాస్తు చేయడంతో ఆ కుటుంబానికి 6 లక్షల రూపాయల చెక్కును టిడిపి నేతలు సమక్షంలో అందజేశారు. అలాగే కంచిలి మండలం అంపురం పంచాయతీ నరసన్న ముకుందపురం గ్రామానికి చెందిన నారద బాలరాజుకు కూడా ఇదే విధంగా 67 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మండల టీడీపీ అధ్యక్షుడు మాదిన రామారావు కిషోర్ కుమార్ పాడి, శ్రీరాములు, శ్రీకాంత్ వంశి సోమేశ్ మనీ భాస్కర్, టీడీపీ యువ నేత మాదిన ప్రదీప్, కాలింగ కార్పొరేషన్ డైరెక్టర్ బార్ల చినబాబు పల్లయ్య పాండు పాల్గొన్నారు.

పర్యావరణ అవగాహన పెంచేందుకు సిక్కోలు హరిత మహోత్సవం

ప్రముఖ వైద్యులు కూర్మాన వినోద్ కుమార్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : పర్యావరణ అవగాహనను పెంపొందించడమే సిక్కోలు హరిత మహోత్సవమని, ప్రముఖ వైద్యులు కూర్మాన వినోద్ కుమార్ అన్నారు. శ్రీకాకుళం అసోసియేషన్ ఆఫ్ పీడియాట్రిక్స్ ఆధ్వర్యంలో సిక్కోలు హరిత మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్న విషయం విదితమే. కార్యక్రమంలో భాగముగా రెండవ రోజు పాఠశాల స్థాయిలో నిర్వహించిన చిత్రలేఖన పోటీలలో అర్హత సాధించిన వారికి బహుమతులను ముఖ్య అతిధులచే అందించామని, స్టాల్స్ లో మిల్లెట్ ఫుడ్, టెర్రస్ గార్డెనింగ్, హైడ్రోపోనిక్స్, కంప్రెస్డ్ ఆయిల్స్, హ్యాండ్లూమ్స్, ఇత్తడి వస్తువులు, వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులు, హోమ్ మేడ్ ఆర్గానిక్ ఫుడ్స్ వంటి విభిన్న విభాగాలు ప్రదర్శించడం జరిగిందని అసోసియేషన్ సభ్యులు వైద్యులు కూర్మాన వినోద్ కుమార్ తెలిపారు. పర్యావరణం, ఆరోగ్యం, సహజ జీవన విధానాల ప్రోత్సాహానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని ఈ సందర్భగా నిర్వాహకులు పేర్కొన్నారు. సిక్కోలు హరిత మహోత్సవం పర్యావరణ అవగాహనను పెంపొందించడమే కాకుండా, సహజ ఉత్పత్తులు, వ్యవసాయ ఆధారిత ఉపాధి అవకాశాల ప్రదర్శనకు వేదికగా నిలుస్తోందన్నారు. చీఫ్ ఆర్గనైజర్ ఎన్.విజయ్‌కుమార్, సెక్రటరీ దార్లపూడి రవి, కో .చైర్ పర్సన్స్ నటుకుల.మోహన్, గీతా శ్రీకాంత్, ఎగ్జిక్యూటివ్ చైర్ పర్సన్ డాక్టర్ వందాన సచిత్ర, శాప్ ప్రెసిడెంట్ డా. వి.శ్రీరామ్‌మూర్తి, సెక్రెటరీ డా. వినోద్ కుమార్ ప్రత్యేక చొరవతో ఈ మహోత్సవం విజయవంతమైందని వక్తలు పేర్కొన్నారు. నగర ప్రజలు తప్పకుండా ఈ మహోత్సవాన్ని సందర్శించాలని, ఇటువంటి అవకాశాలు మళ్ళీ మళ్ళీ రాకపోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యుల బృందం, నగర వైద్యులు, వక్తలు, ప్రముఖులు, అధికారులు, స్వచ్ఛంధ సేవా సంస్థ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

అటెండర్‌కు విరాళం అందజేత

విశాలాంధ్ర - నందిగాం : స్థానిక మండల వనరుల కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న అటెండర్ మోహన్ నోటి క్యాన్సర్ బాధ పడు తుండడంతో వైద్య ఖర్చులు నెమిత్తం మండల జేఏసీ సంఘం ఉపాధ్యాయులు రూ.64, 100 విరాళాన్ని ఎంఈవో జి.నరసింహులు సమక్షంలో బుధవారం అందజేశారు. ఆయన ఆరోగ్యం కుదుటు పడాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

లింగ వివక్షను రూపుమాపాలి

విశాలాంధ్ర - నందిగాం : లింగ వివక్షతను రూపు మాపాలని ఏపీఎం మనోరత్నం అన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో డ్వాక్రా మహిళలతో సమావేశం నిర్వహించి నందిగాం పుర వీధుల్లో అవగాహన ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

నిరుపేదలకి ఆసరా ముఖ్యమంత్రి సహాయ నిధి

విశాలాంధ్ర - కవిటి : నిరుపేదలకు ఆసరా ముఖ్యమంత్రి సహాయనిదని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. ఈ మేరకు బుధ వారం ఆయన క్యాంపు కార్యాలయం రామయ్య పుట్టుగలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇద్దివాని పాలెం, ఎం.ఎస్.పల్లి, లొద్ద పుట్టుగ గ్రామాలకు చెందిన ముగ్గురికి రూ.14 లక్షలు విలువైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

హక్కుల రక్షణ మనందరి బాధ్యత : టెక్కలి సీనియర్ సివిల్ జడ్జి నిర్మల

విశాలాంధ్ర - టెక్కలి : హక్కుల రక్షణ మనందరి బాధ్యత అని టెక్కలి సీనియర్ సివిల్ జడ్జి బి. నిర్మల అన్నారు. ప్రపంచ మానవ హక్కుల దినోత్సవ సందర్భగా బుధవారం టెక్కలి పట్టణంలో మానవ హక్కులపై నినాదాలు చేస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఆమె మాట్లాడుతూ మానవ హక్కులను కాపాడవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరు పై ఆధారపడి ఉందని, ప్రతీ ఒక్కరు మానవ హక్కులను తెలుసుకోవాలని, స్వేచ్ఛగా జీవించాలని, హక్కులను గౌరవించాలని ఆమె సూచించారు. ఈ అవగాహన ర్యాలీలో టెక్కలి న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షులు చంద్రశేఖర పట్నాయక్, టెక్కలి కోర్టు ప్రభుత్వ న్యాయవాది డివి. వివేకానంద, ఇతర న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇరిగేషన్ మినిస్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే ఈశ్వరరావు

విశాలాంధ్ర - లావేరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఈశ్వరరావు మర్యాదపూర్వకంగా బుధవారం అమరావతి లో కలిసారు. మడ్డువలస, తోటపల్లి కాలువల ఆధుని కరణ మరియు చివరి ఆయకట్టు వరకు నీటి పంపిణి కోసం కాలువ నిర్మాణం పూర్తి చేయడానికి అవసరమైన నిధులు మంజూరు కోసం వినతి పత్రాన్ని మరొకసారి అందజేసారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి ఈ విషయమై సాగునీటి ప్రాజెక్ట్ ల విషయంలో త్వరతగతిన పూర్తి చేయడానికి సంకల్పంతో ఉన్నారని పేర్కొన్నారు.

సకాలంలో బ్యాంకు గ్యారంటీలు కట్టి ధాన్యం కొనుగోలు చేయండి : ఆర్డీఓ కృష్ణమూర్తి

విశాలాంధ్ర - మెలియపుట్టి : మిల్లర్లు అందరూ సకాలంలో బ్యాంకు గ్యారంటీలను కట్టి రైతుల వద్దనున్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని టెక్కలి ఆర్డిఓ కృష్ణమూర్తి అన్నారు. బుధవారం నాడు చాపలలో నున్న రైస్ మిల్లును సందర్శించి మిల్లర్లతో మాట్లాడారు. ఇక్కడ బ్యాంకు గ్యారం టీలు లేకపోవడం వల్ల రైతులు వేరువేరు ప్రాంతాలకు వెళ్లి వేయ ప్రయాసలకు లోనై ఇబ్బందులకు గురి అవుతున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకుని ఇక్కడ మిల్లర్లు అందరూ సకాలంలో బ్యాంకు గ్యారంటీలు కట్టి రైతుల వద్దనున్న ధాన్యాన్ని కొనుగోలు జరిగేలా చూడాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అంతకుముందు అంతకు ముందు ఆఫ్షోర్ రిజర్వాయర్ నిర్మాణ ప్రక్రియకి సంబంధించి చీపురుపల్లి, దాసుపురం, సవర చీపురుపల్లి తదితర గ్రామాలను సందర్శించారు అలాగే అప్రోచ్ రోడ్డు నిర్మాణం జరగనున్న స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో కృష్ణమూర్తితో పాటు తహసిల్దార్ పాపారావు, సిఎస్ డీటీ కుమారి, సీనియర్ సహాయకులు ఎస్విజే మోహన్ రావు, మిల్లర్లు, ఆర్ఐ, వీఆర్వోలు సిబ్బంది తదితరులు ఉన్నారు.

జెండర్ క్యాంప్‌పై ర్యాలీ

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : జెండర్ క్యాంపైన్‌లో భాగంగా బుధవారం మండల కేంద్రమైన వజ్రపుకొత్తూరులో ఏపీఎం గొడబ ప్రసాదరావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 25వ నుంచి డిసెంబరు 23వ తేదీ వరకు నాలుగు వారాలు పాటు గ్రామ సంఘాల, స్వయం సహాయక సంఘాలతో ఈ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో మండల మహిళా ప్రతినిధులు సరస్వతమ్మ, చంద్రకళ, సొంపమ్మ, రేణుక, సౌజన్య, మీనలు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితుడికి ముఖ్యమంత్రి సహాయ నిధి

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలం ఇద్దివానిపాలెం గ్రామానికి చెందిన కొరియా రుద్రయ్యకి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ చేతుల మీదుగా ఆయన క్యాంపు కార్యాలయం రామయ్య పుట్టుగలో రూ.3 లక్షలు చెక్కను అందజేశారు. రుద్రయ్య గత కొన్ని నెలలుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఉన్న విషయాన్ని తెలుసుకొని చొరవ తీసుకొని కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్కు ప్రభుత్వం ద్వారా సహాయం అందజేశారు. ఖర్చులు అధిక మొత్తంలో కావడంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పరిహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పాడ రామారావు, వారధి పురుషోత్తం, కర్రి హరికృష్ణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

రేయింబవళ్ళు ‘బార్ల’ మద్యం విక్రయాలు...!

- నిబంధనలకు నీళ్లు
- చోద్యం చూస్తున్న అధికారులు
- అక్రమ విక్రయాల మొత్తం ఎవరి జేబులోకి..

విశాలాంధ్ర - ఆమదాలవలస : అక్రమ మద్యం నివారించేందుకు ప్రభుత్వం జనాభా ప్రాతిపదికన మద్యం విక్రయాలకు షాపుల నియామకానికి మార్గదర్శకాలని విడుదల చేస్తూ అనుమతుల ను అందించింది. అక్రమ సంపాదనకు ఆశపడ్డ కొంత మంది అడ్డుగోలుగా మద్యాన్ని విక్రయాలు చేస్తూ నిబంధనలకు తిలోదకాలిస్తూన్నట్లు విమర్శలు ఉన్నాయి. శ్రీకాకుళం కార్పొరేషన్ నుంచి ఆముదా లవలసకు 10.5 కిలోమీటర్ల దూరం ఉండాలన్న నిబంధన ఉన్నప్పటికీ గజిట్లో ఆ లేకపోవడంతో ఎక్సైజ్ అధికారులు ఆర్ అండ్ బి నుంచి మూడుసార్లు దరఖాస్తులు చేసి చివరకు 8.475 కిలోమీటర్లు దూరాన్ని రికార్డ్ చేయించారు. అది కూడా డి ఈ ఈ ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో అందింది. గెజిట్ నోటిఫికేషన్‌లో దూరాన్ని పొందుపరచకపోవడంతో గుత్తేదారు అధికారులు ఒకటై ప్రభుత్వానికి రావలసిన కిస్తీ 20 లక్షల రూపాయలను చెందకుండా చేసినట్లు తెలిసింది. ఇలా ఆముదాలవలస పట్టణంలో ఏర్పాటుచేసిన రవితేజ బార్ అండ్ రెస్టారెంట్ నిబంధనలకు తిలోదకాలిస్తూ ఏర్పాటు చేశారన్న విమర్శలు ఉన్నాయి. దానికి తోడు సమీపాలను లేకుండా విక్రయాలు చేస్తూ రేయింబవళ్ళు బార్ల తెరిచే ఉండడం పలువురుని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. బార్‌కి అతి సమీపంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన లక్ష్మీనగర్ ఉన్నత పాఠశాల ఉంది. ఈ పాఠశాలలలో ఇప్పటికే ప్రతీఏటా కనీసం 15మందికి తగ్గకుండా ట్రిపుల్ ఐటీకి ఎంపికవుతున్నారు. అటువంటి పాఠశాలకు సమీపంలో ఉండడం వలన కూడా విమర్శలు ఉన్నాయి. నిబంధనలు అతిక్రమించి బార్ నడుపుతున్న వైనాన్ని అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తుండటంతో వారిపై పనులు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం ఇటీవల సవరించిన సమయంలో ఉదయం 9 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు విక్రయాలు చేయొచ్చు. రైల్వే స్టేషన్ పక్కనే ఉండటంతో ప్రయాణికులతో నిత్యం ఆ ప్రాంతం సందడిగా ఉంటుంది. దీంతో రేయింబవళ్ళ విక్రయాలకు ఉపక్రమిస్తున్నారు అన్న విమర్శలు ఉన్నాయి. సమయపాలన పాటించకుండా చేస్తున్న విక్రయాల్లో అక్రమాలు ఎవరి జోబులోకి వెళుతున్నాయన్న విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వం నుంచి సరుకు కొనుగోలుకు కమీషన్ బార్ కు లేకపోవడంతో దొడ్డి దారిన పక్క జిల్లా నుంచి తెచ్చి రాత్రి 12 తర్వాత నుంచి ఉదయం 9 వరకు విక్రయిస్తున్నట్లు తెలుస్తుంది. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నట్టు తెలుస్తుంది. పక్క జిల్లా వైన్ షాప్ పేరుతో రవితేజ బార్ అండ్ రెస్టారెంట్ కు మద్యం నిలువలు చేరుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఆ షాపులకు వచ్చే కమిషన్ కూడా ఇక్కడ పార్టనర్ కు అందుతున్నాయన్న విమర్శలు ఉన్నాయి. ఏఆర్ఈటి ద్వారా అదికాదాయాన్ని పొందే మార్గాన్ని గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్నారన్న విమర్శ ఉంది. ఎప్పటికప్పుడు రికార్డులు తనిఖీ చేయవలసిన ఎక్సైజ్ అధికారులు ఆర్ వన్ ఆర్ టు రికార్డులను కార్యాలయానికి రప్పించుకుని సంతకాలు చేస్తున్నారని తెలుస్తోంది. అంటే వచ్చే సరుకు ఎంట్రీ రికార్డు గాని విక్రయాలు చేసే రికార్డులు కానీ నిల్వ ఉండే సరుకు గాని ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణ లేకుండానే ఉన్నాయనేది తేటతెల్లమ వుతుంది. ఆధ్యాంతం బార్ ఏర్పాటు నుంచి మద్యం విక్రయాల వరకు సమయపాలన లేకుండా నిబంధన లకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని అందుకు అధికారులు అండదండలు పుష్కలంగా ఉన్నాయని పలువురు చర్చించు కుంటున్నారు. ఈ విషయమై ఎక్సైజ్ ఏసి పైడి రామచంద్రరావును వివరణ కోరగా తమ అధికారిని పంపించి పరిశీలన చేస్తామని తెలిపారు. గుడి, బడి ఎండోమెంట్ పరిధిలో ఉన్న దేవాలయమైన, ప్రభుత్వ పాఠశాల అయిన 100 మీటర్ల దూరం దూరం ఉండాలని తెలిపారు.

కిడ్నీ వ్యాధితో సీతారాం మృతి

విశాలాంధ్ర - మందస : మండలం గొల్లల పాలెం గ్రామానికి చెందిన నర్తు సీతారాం కిడ్నీ వ్యాధితో బాధపడుతూ హరిపురం ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో చికిత్స పొందారు ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ చేస్తుండగా బుధవారం మరణించారు. మృతుడు విప్లవోద్యమంలో సంవత్సరాల తరబడి పనిచేసారు. ప్రజా సమస్యలపై పోరాటం చేసిన గుర్తింపు ఆయనకు ఉంది. అమర జీవులు విప్లవోద్యమ నాయకులు కామ్రేడ్ కుమా రన్న జయక్క పైలా వాసుదేవరావు చంద్రమ్మ నాయకత్వంలో విప్లవోద్యమం అభివృద్ధి కోసం కృషి చేశారని విప్లవ అభిమానులు అంటున్నారు ఈయన మృతి పట్ల వామపక్ష పార్టీలు అభిమానులు గ్రామ ప్రజలు సంతాపం తెలియజేసి ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

గిరిజన ప్రాంతాల అభివృద్ధే కూటమి ప్రభుత్వం ధ్యేయం

పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర - మందస : గిరిజన ప్రాంతాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయమని పలాస ఎమ్మెల్యే గౌతమ్ శిరీష అన్నారు. బుధవారం మందస మండలంలో గిరిజన ప్రాంతాలకు వంతెనల నిర్మాణానికి ఎమ్మెల్యే శిరీష భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా ఈ ప్రాంత గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ఉండేవారని, ప్రతి వర్షాకాల సీజన్ మూడు నాలుగు రోజులు పాటు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుండేదని, కొన్ని అత్యవసర పరిస్థితుల్లో కూడా చాలా ఇబ్బంది పడే సందర్భాలు ఉన్నాయని అన్నారు. అయితే గడచిన సాధారణ ఎన్నికల సమయంలో గౌతు శిరీష ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ మారుమూల గిరిజన గ్రామాలకు వచ్చినప్పుడు వారు ఈ సమస్యను ఆమె దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గిరిజనుల సమస్యలను తీరుస్తానని ఆనాడు ఇచ్చిన హామీ నెరవేర్చేందుకు కృషి చేశానని అన్నారు. అందులో భాగంగానే మందస మండలం చీపి బీటి రోడ్డు నుండి బుడంభో బ్రిడ్జి కు 60 లక్షలు రూపాయలు మరియు మందస దాల్సరి బీటి రోడ్డు నుండి బుడంభో బ్రిడ్జి కు 60 లక్ష లు మొత్తం 1 కోటి 20 లక్షల రూపాయలు ఐటిడిఏ నిధులు మంజూరు చేయించి భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ఇది కూటమి ప్రభుత్వ పని తీరుకు నిదర్శనమని ఆమె అన్నారు. భవిష్యత్తులో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి మరింత కృషి చేస్తానని పీఎం జన్మన్ పథకం కింద గిరిజనుల కోసం ప్రత్యేక వసతులతో కూడిన పాఠశాలలను ఇప్పటికే దబార్సింగి వద్ద నిర్మిస్తున్నామని ఒక నెల రోజుల్లో పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామన్నారు. పలాస మండలం దాన గోర లో కూడా మరో గిరిజన పాఠశాలకు శ్రీకారం చుట్టబోతున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో పలాస నాయకులు లోడగల కామేష్ యాదవ్, గురిటి సూర్య నారాయణ సవర రాంబాబు, మందస మండల నాయకులు భావన దుర్యోధన, లబ్బ రుద్రయ్య, సాలిన మాధవ రావు, తమిరి భాస్కరరావు,దొంకురు తిరుపతి, ముంజెటి చంద్ర శేఖర్, నవీన్ యాదవ్, సంతోష్ పండా, మజ్జి భాస్కర్, కర్రయ్య మట్ట మహేష్, లచ్చయ్య, ఇతర నాయకులు, కార్యకర్తలు, ఐటీడీఏ డిఈ, జె ఈ మరియు స్థానిక గిరిజనులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విజన్ బిల్డింగ్ కార్యక్రమంపై రెండో రోజు శిక్షణ

విశాలాంధ్ర - కవిటి : కవిటిలో గల మండల మహిళా సమైక్య భవనంలో ఏపీఎం గోవిందరావు ఆధ్వర్యంలో సీసీలు, వివోఏలు, ఈసీ సభ్యులకు ఎంసిఎల్ఎఫ్ కార్యక్రమంలో భాగంగా విజన్ బిల్డింగ్ కార్యక్రమంలో రెండవ రోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి మండలస్థాయి వరకు ఉండే పొదుపు మహిళలు వ్యక్తిగతంగా సామూహికంగా ఆర్థిక పరిపుష్టి సాధించేందుకు వారి కలలను, లక్ష్యాలను, గమ్యాల గూర్చి అవగాహన కల్పించామని తెలి పారు. ముఖ్యంగా ఎనిమిది లక్ష్యాలను నిర్దేశించామని తెలిపారు. వాటి గురించి నాలుగు రోజులపాటు సభ్యులకు శిక్షణ తరగతులు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌టిబి అకౌంటెంట్లు, సీసీలు, వివోఏలు, ఎల్ సి పాల్గొన్నారు.

పుస్తకాలు మన జీవితంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి

యూటీఎఫ్ మందస ప్రధాన కార్యదర్శి ఈశ్వరరావు

విశాలాంధ్ర - మందస : యూటీఎఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ ఆధ్వర్యంలో, నిష్ణాతులైన ఉపాధ్యాయులచే రూపొందించబడిన యుటిఎఫ్ ఎస్ ఎస్సి మోడల్ టెస్ట్ పేపర్స్ బుధవారం మందస ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస రావు చేతుల మీదగా పంపిణీ జరిగింది. పాఠశాలలో గల 130 మంది విద్యార్థులకు సరిపోయే టెస్ట్ పేపర్లను పాఠశాల పూర్వ విద్యార్థి ఎస్ఎస్సి 1987 బ్యాచ్ కి చెందిన వ్యాపారవేత్త వడ్డి గోపాల్ ఆర్థిక సహకారంతో ప్రతి విద్యార్థికి అందించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మందస ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరరావు, కోశాధికారి సోమనాథ్ శిష్టు మాట్లాడుతూ యుటిఎఫ్ అంటే ఉద్యమాలు, పోరాటాలే కాదు సామాజిక స్పృహ కలిగి అకాడమిక్ సైడ్ నుండి ప్రతి సంవత్సరం నిష్ణాతులైన ఉపాధ్యాయులు చేత ముద్రించబడ్డ టెస్ట్ పేపర్లు 10వ తరగతి విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడు తున్నాయని తెలియజేశారు. ప్రతి సబ్జెక్ట్ నుండి 75 నుండి 80 మార్కులు తెచ్చుకోవచ్చునని అన్నారు. దాత వడ్డి గోపాల్ మాట్లాడుతూ తన ఇద్దరు పిల్లలు ఇదే పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థితిలో స్థిరపడ్డారని, నిష్పక్షపాతంగా కష్టపడే సీనియర్ ఉపాధ్యాయులు పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారని, రాష్ట్రస్థాయిలో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ పూర్వపు జిల్లా కార్యదర్శి రాజాన పరమేశ్వర రావు, మండల పూర్వపు అధ్యక్షులు దుర్గాప్రసాద్ పాణిగ్రాహి, యుటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ వండి మల్లికార్జునరావు, సురేష్ చంద్రపండ, పితంబరం మాలి, డి.సత్యనారాయణ, సిఐటియు కార్యదర్శి దిలీప్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు అధిక సంఖ్య లో పాల్గొని దాత వడ్డీ గోపాల్ కు అభినందనలు తెలియజేశారు.

పూర్తి అవగాహనతోనే ఆర్థిక అభివృద్ధి : వెలుగు ఏపీఎం కూర్మారావు

విశాలాంధ్ర - మందస : మహిళా సంఘాలలో రుణం పొంది ఎంటర్ప్రైనర్ యాక్టివిటీ చేసే ముందుగానే చేపట్టబోయే కార్యక్రమం కోసం పూర్తిస్థాయి అవగాహన ఉంటేనే ఆ వ్యాపారంలో ఆర్థికాభివృద్ధి సాధ్యపడుతుందని వెలుగు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. బుధవారం మండల మహిళా సమాఖ్య ప్రెసిడెంట్ శ్రీమతి యాభాజి రమణమ్మ అధ్యక్షతన జరిగిన పాలకవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఏ విధమైన ప్రాసెసింగ్, డాక్యుమెంటేషన్, ఇన్స్పెక్షన్, చార్జీలు లేకుండా పంచ సూత్రాలు పాటిస్తున్న సంఘ సభ్యురాలు ఆదాయాభివృద్ధి కార్యక్రమాలకు కేవలం 92 పైసలు వడ్డీ తోనే సంఘానికి ఎనిమిది లక్షల రూపాయలు వరకు ఇస్తున్న శ్రీనిధి రుణాలను సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు. ఒకే పంట పండిస్తున్న మహిళా రైతులందరూ రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేసుకొని ఆధునిక వ్యవసాయ యాంత్రీకరణ పద్ధతుల ద్వారా లాభసాటి వ్యవసాయ ఉత్పత్తులను పొందడమే కాకుండా ప్రభుత్వం ద్వారా గిట్టుబాటు మార్కెట్ ధరలను పొందే అవకాశాలను అందిపుచ్చు కోవాలన్నారు. జీడి ,కొబ్బరి రైతులతో పాటు చిరుధాన్యాలను, పప్పు ధాన్యాలు, నూనె గింజలను పండిస్తున్న చిన్న సన్న కారు రైతులు తప్పనిసరిగా ఈ రైతు ఉత్పత్తిదారుల సంఘాలలో సభ్యులుగా చేరాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య కోశాధికారి మెట్ట శారద, కార్యదర్శి శైలజ, అకౌంటెంట్లు కళ్యాణి, కృష్ణకుమారి, డేటా ఎంట్రీ ఆపరేటర్ రాజారాం,క్లస్టర్ కోఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడల వైపు దృష్టి సారించాలి

విశాలాంధ్ర - మందస : మండలం సొండిపూడి పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుందర్ సాల్మన్ చేతుల మీదుగా బాల్ బ్యాడ్మింటన్ కోర్టు ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయులు మాట్లాడుతూ బాల్ బ్యాడ్మిన్టన్ క్రీడకు తిరిగి పూర్వ వైభవం రావాలని ప్రతి పాఠశాలలో దీనిని విద్యార్థులకు నేర్పించాలని సూచించారు. ఈ గేమ్ యొక్క రూల్స్ ను విద్యార్థులకు పాఠశాల పి.డి ఎస్ .విజయ్ గారు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలి

పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ విశ్వనాథ్ గంగాధర్

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలని సంతబొమ్మాళి మండలంలో దండుగోపాలపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ విశ్వనాథ్ గంగాధర్ అన్నారు. కాకరపల్లి గ్రామంలో బుధవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. రోగులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. జ్వరం జలుబుతో పాటు ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా తనిఖీ లు నిర్వహించి మందులు పంపిణీ చేసారు. అలాగే కొంతమంది దీర్ఘకాలి వ్యాధిగ్రస్తులు ఇంటికి వైద్య సేవలు అందించారు. వ్యక్తిగత శుభ్రత పాటిస్తూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని సూచించారు. వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. పాఠశాలలో విద్యార్థులు వద్దకు వెళ్లి ఆరోగ్య పరీక్షలు చేశారు. గ్రామంలో కుళాయిల వద్ద పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఏదైనా వైద్యపరంగా సమస్య వచ్చినట్లయితే వైద్య సిబ్బంది దృష్టికి తీసుకురావాలని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా చూసుకున్నట్లయితే సీజనల్ వ్యాధుల నుండి బయటపడవచ్చున్నారు. తాళ్లవలస లో డయేరియా కేసులు కొత్తవి నమోదు కాలేదని పూర్తిగా కంట్రోల్ అయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పల్లి జోగారావు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మానవ హక్కులకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - సోంపేట : సమాజంలో ప్రతి వ్యక్తికి మానవ హక్కులను రాజ్యాంగ బద్ధంగా అనుభవించే స్వేచ్ఛ ఉందని సోంపేట కోర్టు జిల్లా ఆరవ అదనపు న్యాయమూర్తి కోడూరి కిషోర్ బాబు అన్నారు. మానవ హక్కుల దినోత్సవం సందరేగా బుధ వారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సదస్సును నిర్వహించి మాట్లాడారు. మానవ హక్కులకు ఎవరైనా భంగం కలిగిస్తే చట్టరీత్యా మానవ హక్కుల పోరంకు ఫిర్యాదు చేసి తగు న్యాయం పొందవచ్చని అన్నారు. ఇటువంటి సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ప్రతి పౌరుడు రాజ్యాంగబద్ధంగా హక్కులను స్వేచగో అనుభ వించాలని సూచించారు. ఈ కార్య క్రమంలో ఎంపీడీవో ఈశ్వరమ్మ, బార్అసోసి యేషన్ అధ్యక్షుడు శైలేంద్ర, సీనియర్ అడ్వకేట్లు మద్దు సర్వేశ్వరరావు, రుక్మాంగద రావు కళ్యాణీ దేవి తదితరులు పాల్గొన్నారు.

ఆటలతోనే ఆరోగ్యం.. క్రమశిక్షణ : ఎమ్మెల్యే మామిడి

విశాలాంధ్ర - కొత్తూరు : ఏ ఆటలైన ఆరోగ్యాన్ని మేధాశక్తిని పెంచుతూయాని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాత పట్నం నియోజకవర్గ స్థాయి మూడు రోజులు పాటు నిర్వహించే గ్రిగ్స్ 76వ ఆటల పోటీలను అయన ప్రారంభించి అనంతరం మాట్లాడారు. చదువు ఎంత ముఖ్యమో, అటలు అంతకన్నా ముఖ్యం అని అన్నారు. కూటమి ప్రభుత్వం క్రీడలను ప్రోత్సాహన్నీ స్తుంది అతన్నారు. నారా లోకేష్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టేకా విద్యారంగంలో అనేక మార్పులు సంస్కారనలు చోటు చేసుకున్నాయి అని ఏ మ్మెల్యే మామిడి గోవిందారావు అన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే మామిడికి హైస్కూల్ హెచ్. ఏం..గోవిందా రావు, ఉపాధ్యాయలు ఎమ్మెల్యే మామిడికి స్వాగతం పలికారు ఆయన కాసేపు బాలీబాలకుల ఆటల ను తిలకించారు. పోటీలు కు విచ్చేసిన క్రీడాకారులతో ఎమ్మెల్యేమామిడి ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసి వరప్రసాద్‌రావు, టీడీపీ మండల కమిటీ అధ్యక్షులు ఆగత ముడి మాధవ్ రావు, పిఎసిఏ స్ చైర్మన్ మాతలగాంధీ.. టీడీపీ యువ నాయకులు ఆగత మూడీ అరుణ్ కుమార్ బిల్లింగి సంజీవ్‌రావు వి.వెంకట కృష్ణ, ఎల్.లక్ష్మి నారాయణ నాయుడు తదితరులు పాల్గొన్నారు

మెట్టూరులో వైసీపీ కోటి సంతకాల ర్యాలీ

విశాలాంధ్ర - కొత్తూరు : కూటమి ప్రభుత్వం పలనా వైఫాల్యాలుపై వైసీపీ నాయకులు, మాజీ పిఏసిఎస్ చైర్మన్ చింతాడ సూర్య నారాయణ ఆధ్వర్యంలో బుధవారం మెట్టూరు సెంటర్‌లో కోటి సంతకాల ర్యాలీ నిర్వహించారు ప్రభుత్వ వైఫాల్యాలు ను ప్రజలకు వైసీపీ నాయుకులు వివరించారు. ఈ కార్యక్రమంలో మెట్టూరు ప్రాంత వైసీపీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికలు ప్రచారం

విశాలాంధ్ర - పలాస : జిల్లా ఆసుపత్రి, సెంట్రల్ డ్రగ్ స్టోర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారి డ్రగ్ స్టోర్, అర్బన్ హెల్త్ సెంటర్స్ లలో గల ఫార్మసిస్టులందరినీ కలిసి ఉత్తరాంధ్ర నుంచి పోటీ చేస్తున్న కోలా శ్రావణ్ కుమార్ ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బుధవారం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోనెల గోపాల్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుంచి ఫార్మసీ రంగంలో పనిచేస్తున్న వివిధ రంగాల వ్యక్తులు సమూహంగా యునైటెడ్ రిజిస్టర్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ పానెల్ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థుల అందర్నీ ఓటు వేసి గెలిపించాలని కోరారు. జిల్లా అధ్యక్షులు రెజెటీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మన హక్కులు పరిరక్షణకు బలోపేతం చేయదానికి మన పానల్లో ఉన్న వ్యక్తులకు ఓట్లు వేయాలని కోరారు. ఓటు హక్కును వినియోగించుకునే పద్ధతిని అవగాహన కల్పించారు. జిల్లా ఏపీ ఎన్జీవో సంఘ సభ్యులను కూడా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ సెక్రెటరీ ఎల్ రామారావు సీనియర్ కామ్రేడ్ గుంట.సోమేశ్వరరావు జిల్లా కార్యదర్శి పొన్నాడ. విజయ మోహన్, ధనుంజయ, తులసి, విజయలక్ష్మి, భవాని వెంకటరమణ, విధాన పరిషత్తు రామచంద్ర,శ్రీనివాస తదితరులు పాల్గొన్నారు.

రూ.27 వేలు విలువగల గంజాయి పట్టుకున్న పోలీసులు

విశాలాంధ్ర - నరసన్నపేట : మండలంలోని మడపాం టోల్ ప్లాజా వద్ద మంగళవారం రాత్రి గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారని సి.ఐ, ఎం.శ్రీనివాసరావు తెలిపారు. చిత్తూరు జిల్లా, మదనాపురం గ్రామానికి చెందిన ఏ-1ముద్దాయి అయిన జల్లి శివకుమార్, ఒడిషాకు చెందిన ఏ-2ముద్దాయి అయిన అశారాణిదాస్ అనే మహిళతో సహజీవనం చేస్తూ, ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో వీరిద్దరూ ఒడిషా రాష్ట్రం, పూరిపట్నంలో డియోగన్ పొచ్చాదేశ్ గ్రామానికి చెందిన ప్రీతి రంజనా నాయక్ అనే వ్యక్తి వద్ద సుమారు 9,410కిలో గ్రాముల గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేశారన్నారు. ఈ గంజాయిని హైదరాబాద్ తీసుకొని వెళ్తుండగా మండలంలోని మడపాం టోల్ గేట్ వద్ద ఎస్.ఐ, కె.శేఖర్‌రావు వాహనాలు తనిఖీ చేస్తుండగా గంజాయితో పట్టుబడ్డారని తెలిపారు. వీరి వద్ద నుండి రూ. 27వేల విలువ చేసే గంజాయిని స్వాధీనం చేసుకున్నారని అన్నారు. గంజాయితో పాటు వీరివద్ద నుండి రెండు ఆండ్రాయిడ్ ఫోన్‌లు స్వాధీనం చేసుకొని, వీరి ముగ్గురిని అరెస్టు చేశామన్నారు.

ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు

విశాలాంధ్ర - కొత్తూరు : కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఉజ్వల పథకంలో భాగంగా బుధ వారం కొత్తూరులో గల ఇండియన్ గ్యాస్ బ్రాంచ్ పలు వురు మహిళాకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు పంపిణి చేసారు. వైస్ఎంపీపీ చేతలు మీదుగా లబ్ధిదారులకు గ్యాస్ పరికరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయుకులు కోయిలపు సంజవ్ రావు, వెంకట కృష్ణ, బోర శ్రీరాములు పాల్గొన్నారు

అనుమానాస్పదంగా వృద్ధురాలు మృతి

విశాలాంధ్ర - పోలాకి : మండలంలో బెలమర గ్రామములో దండుపాటి అప్పమ్మ (68) అనుమానస్పదంతో వృద్ధురాలు మృతి చెందినట్లు పోలాకి పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే వృద్ధురాలు కుమారుడు దండుపాటి వెంకటరమణ (45) మద్యానికి బానిసై భార్య పిల్లలతో ఊర్లోనే ఉంటూ తల్లిని సరిగా చూడకపోవడం వలన ఆయనపై అను మానంతో అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రంజిత్ తెలిపారు. గత రెండేళ్లుగా వృద్ధురాలు క్యాన్సర్ వ్యాధి పచ్చకామెర్లతో బాధపడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఏదేమైనప్పటికీ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రంజిత్ తెలిపారు.

జిల్లా స్థాయి గ్రిగ్స్ పోటీలకు బొరివంక విద్యార్థులు

విశాలాంధ్ర - కవిటి : జిల్లా స్థాయి గ్రిగ్స్ పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొరివంక విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్ఎం సన్నపుల రామకృష్ణ తెలిపారు. ఇటీవల జరిగిన నియోజకవర్గ స్థాయిలో జరిగిన గ్రిగ్స్ పోటీలలో పాల్గొన్న విద్యార్థులు కబడ్డీలో ప్రథమం స్థానం, ఖోఖోలో ద్వితీయ స్థానం సాధించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా పాఠశాల వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి, విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన పీడిలు సుహాస్ కుమార్, జలజాక్షి, విద్యార్థులకు ఎంఈఓలు ధనుంజయ మజ్జి, సనపల రామకృష్ణ, స్థానిక సర్పంచ్ బెందాళం. శ్రీరామ్ ప్రసాద్, ఎంపీటీసీ దుద్ది.సతీష్ కుమార్, మాజీ ఎంపీటీసీ బెందాళం. విజయ్ కుమార్, ఎస్ఎంసి చైర్మన్ బల్లెడ సౌమ్య శ్రీపతి, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

జేసీ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - గార : జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ బుధవారం మండలంలో ఆకస్మికంగా పర్యటించారు. తొలుత శ్రీకూర్మం రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో అమలు జరుగుతున్న ట్రక్ షీట్ జనరేషన్ విధానాన్ని పరిశీలించి, రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం శ్రీకూర్మంలోని సాయి శ్రీనివాస మోడ్రన్ రైస్ మిల్లును తనిఖీ చేశారు. అదే గ్రామంలో బరాటం రామశేషు ట్రేడర్స్ ఎరువుల దుకాణం మూసివేసి ఉండటంపై జేసీ ప్రశ్నించారు. ఆ తర్వాత గారలోని శ్రీ వెంకటేశ్వర మోడ్రన్ రైస్ మిల్లును పరిశీలించి, పలు రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో తహసీల్దార్ ఎం.చక్రవర్తి, ఏఓ డి.పద్మావతి సహా ఇతర సిబ్బంది ఉన్నారు.

డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండల పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంచాయతీ రాజ్ డిపా ర్ట్మెంట్ ఏర్పాటు చేసిన మాట మంతి కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో త్రినాథ్, డిప్యూటీ ఎంపిడిఓ వై.వర ప్రసాద రావు, ఎంజీఓ బి.వి.సుబ్బారెడ్డి, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ రాజ్ శాఖలో తీసుకు వస్తున్న మార్పులు, డిపార్ట్మెంట్ బలోపేతానికి కృషి చేస్తానని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు.

పది పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలి

విశాలాంధ్ర - నరసన్నపేట : రానున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని ఎం.ఈ.ఓ-1,2, యు.శాంతారావు, పి.దాలి నాయుడు అన్నారు. మంగళవారం ఎంఈఓ, దాలినాయుడు మండలంలోని సత్యవరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన 10వ తరగతి 100 రోజుల ప్లాన్‌లో భాగంగా ఉదయం స్టడీ అవర్‌ను పరిశీలించారు. అలాగే ఎంఈఓ-2, యు.శాంతారావు మండలంలోని పోతయ్యవలసలోని ఎంపిపి పాఠశాలను, మాకివలస గ్రామంలోని జెడ్‌పిహెచ్ పాఠశాల సందర్శించి, 100రోజుల యాక్షన్ ప్లాన్ వివరించారు. ఈ కార్యక్రమంలో సత్యవరం హెచ్.ఎం, వకుళ రత్నమాల, ఉపాధ్యాయులు, బి.కేశవరావు, భీమారావు, జ్యోతిరాణి, సుభాషిణి, భవానీ పాల్గొన్నారు.

ప్రారంభమైన టెట్ పరీక్షలు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) బుధవారం ప్రారంభమయ్యాయి. మండలంలోని శ్రీ శివానీ ఇంజరింగ్ కళాశాల (చిలకపాలెం), శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల (ఎచ్చెర్ల)లో ఆన్లైన్లో ఈ పరీక్షలు జరిగాయి. ఈ నెల 21వ తేదీ వరకు జరగనున్న ఈ పరీక్షలు ఉదయం 9.30 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతున్నాయి. శ్రీ శివానీ ఇంజనీరింగ్ కళాశాలలో రెండు షిఫ్ లో కలిపి 220కు 205 మంది, శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో రెండు షిఫ్ట్ లో కలిపి 200కు 184 మంది హాజరయ్యాయి.

ఘనంగా అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్. డా.పి.లత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం రాజనీతి శాస్త్ర విభాగం సహకారంతో జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్. డా.లత మాట్లాడుతూ ప్రతీ వ్యక్తి హక్కులను రక్షించటం, గౌరవించటం, న్యాయం వంటి విలువలను కాపాడుకోవటం సమాజ అభివృద్ధికి అత్యంత అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, శాంతిహేమ్, కళాశాల అధ్యాపకులు, డా.జి.రవికుమార్, టి.త్రినాధరావు, డా.పి.త్రినాధరావు, డా.పూజాభరధ్వాజ్, పవిత్ర పాల్గొన్నారు.

ఎంఎస్సీ కోర్సుల్లో చేరేందుకు గడువు పెంపు

ఎం.ఎస్సీ కంప్యూటర్ సైన్స్, కెమెస్ట్రీ సైన్స్ కోర్సుల యందు చేరేందుకు ఈ నెల 12వ తేదీ వరకూ స్పాట్ అడ్మిషన్స్‌కు ఆంధ్ర విశ్వవిద్యాలయం గడువు పొడిగించడమైందని ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాల, ప్రిన్సిపాల్, డా.పి.లత అన్నారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ పిజి సెట్‌లో క్వాలిఫై అయినవారు, డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఎంఎస్సీలో చేరేందుకు అర్హులన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, స్వంత ధృవీకరణ పత్రాలతో కళాశాల పనిచేసే సమయంలో సంప్రదించాలని కోరారు. ఇతర వివరాలకు ఫోన్ నెం-9502866738, 9959354565కు సంప్రదించాలని తెలిపారు.

హక్కులు, చట్టాలపై అవగాహన అవసరం

పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర - పలాస : హక్కులు చట్టాలపై మహిళలకు అవగాహన అవసరమని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. బుధవారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ కార్యాలయం మెప్మా ఆధ్వర్యంలో డిఎల్ఎఫ్ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. రాష్ట్రంలో ఏ పథకాలు అయిన మహిళలకే పెద్దపేట వేస్తున్నారని మహిళలు పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎనలేని ప్రేమ ఉందని అన్నారు. ఒక కుటుంబంలో మహిళను విద్యా వంతురాలు చేయడం వల్ల ఆ కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుందని తద్వారా ఆ గ్రామం, రాష్ట్రం, దేశం మెరుగుపడుతుందని అన్నారు. అలాంటి అధినాయక నాయకత్వంలో ఎమ్మెల్యేగా తాను పనిచేయడం సంతృప్తిగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాలు నిర్విఘ్నంగా నెరవేరడం తన ఒక్కరి గొప్పతనం కాదని, తన తండ్రి శివాజీ హయాంలో ఉన్న నాయకుల వెన్నుదన్ను నియోజకవర్గంలో సుపరిపాలనను అందించడంలో సహాయపడిందని అన్నారు. సంక్షేమం అభివృద్ధి అనేది ఒక బండికి ఉండే రెండు చక్రాలు లాంటివని ఏ చక్రం లేకపోయినా సరిగ్గా బండి ముందుకు కదలదని అదేవిధంగా రెండిట్లో సంక్షేమం గాని లేదా అభివృద్ధి గాని ఏ ఒక్కటి తక్కువైనా అభివృద్ధి పూర్తిస్థాయిలో అవదని, ఈ రెండిటిని సమపాలల్లో నడిపించే ప్రభుత్వం, కూటమి ప్రభుత్వం అని అన్నారు. అనంతరం మున్సిపాలిటీలో ఉన్న 46 స్లం లేవిల్ ఫెడరేషన్ లతోపాటు క్యాజుల్యాండ్ పట్టణ సమైక్య పదాధికారులతో ప్రమాణ స్వీకారం చేయించారు. కమిషనర్ ఐ శ్రీనివాసులు చేతులు మీదుగా అవని పుష్కవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిటీ మిషన్ మేనేజర్ మోహన్, ఐబి రామారావు, కమిషనర్ ఐ శ్రీనివాసులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

హ్యూమన్ రైట్స్ సదస్సుకు నాయుడు రాజశేఖర్‌కు ఆహ్వానం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా హ్యూమన్ రైట్స్ మరియు సోషల్ జస్టిస్ సదస్సు కార్యక్రమంలో కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి రాందాస్ అత్వాలి తో భేటీసందర్భంగా శ్రీకాకుళం జిల్లాలో ఫిబ్రవరిలో నిర్వహిస్తున్నహ్యూమన్ రైట్స్ సదస్సుకు ఆహ్వానం పలకడం జరిగిందని సామాజిక కార్యకర్త మరియు యునైటెడ్ నేషన్స్ ఎగైనెస్ట్ కరప్షన్ నేషనల్ అంబాసిడర్ నాయుడు గారి రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం మానవ హక్కులను శ్రీకాకుళం జిల్లాలో హరిస్తూ పౌర హక్కులకు భంగంక కలిగిస్తూ సామాజిక న్యాయాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు మానవ హక్కులు భంగం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా ఎస్పీ కి ఆదేశించేలా కోరడం సామాజిక కార్యకర్త అండ్ శ్రీముఖ లింగేశ్వర ఆలయ అనువంశిక అర్చకులు. నాయుడుగారి రాజశేఖర్ తెలియజేశారు.

లక్ష్మీ ప్రసన్నను అభినందించిన పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

విశాలాంధ్ర-హిరమండలం/పాతపట్నం: బుధవారం పాతపట్నం మండలం పెద్ద లోగిడి గ్రామానికి చెందిన దొర చిన్నరావు, విజయలక్ష్మి దంపతుల కుమార్తె లక్ష్మీ ప్రసన్న పెద్ద లోగిడి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చదువుతూ అత్యుత్తమ ప్రతిభ కనబరచి నేషనల్ సాఫ్ట్ టెన్నిస్ పోటీలు కోసం ఎంపిక కావడం గర్వకారణమని పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మీప్రసన్నను తన నియోజకవర్గ కేంద్ర కార్యాలయంలో పిలిచి అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ ఆమెకు రూ. 10,000/- ప్రోత్సాహకంగా అందజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుచూ గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న మా పిల్లలు జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడం మన నియోజకవర్గ ప్రతిష్టను పెంచే విషయం, క్రీడలలో అవకాశాలు అపారం.క్రీడల ద్వారా క్రమశిక్షణ, పట్టుదల, విజయం సాధించే నైపుణ్యాలు పెంపొందుతాయని, లక్ష్మీప్రసన్న వంటి విద్యార్థులు మరింత మంది పిల్లలకు స్ఫూర్తి కావాలని పేర్కొన్నారు. లక్ష్మీప్రసన్న గురువులు, తల్లిదండ్రులు ఆమె ప్రతిభను గుర్తించి ప్రోత్సహించినందుకు ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. విద్యార్థుల ప్రతిభకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై ఉద్యమం

మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి

విశాలాంధ్ర-:ఎల్ఎన్ పేట: కూటమి ప్రభుత్వంపై ప్రభుత్వ మెడికల్ కళాశాలలపై ప్రజల్లో ఎంత స్థాయిలో వ్యతిరేకత ఉందో రాష్ట్ర ప్రజలందరికీ పూర్తిగా అర్థమవుతోందని ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన రచ్చబండ - కోటి సంతకాల సేకరణకు అన్ని వర్గాల ప్రజల నుంచి వచ్చిన స్పందనే నిదర్శనమని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. బుధవారం పాతపట్నం వైకాపా కార్యాలయం వద్ద పాతపట్నం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో ఐదు మండలాల ప్రజలు హాజరై కోటి సంతకాల సేకరణ పత్రాల వాహనంను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ స్పీకర్ సీతారాం మాట్లాడుతూ వెన్నుపోటు పొడవడంలో సిద్ధహస్తుడైన చంద్రబాబు చివరకు వైద్యానికి, వైద్య విద్యకు కూడా వెన్నుపోటు పొడుస్తున్నాడని, కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ వైద్యాన్ని పేదలకు సొంతం చేసిన వైయస్సార్ స్ఫూర్తితో వైయస్ జగన్ 17 మెడికల్ కళాశాలలు నిర్మించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎన్ పేట, హిరమండలం, కొత్తూరు, మెళియాపుట్టి, పాతపట్నం మండలాల ఎంపీపీ లు, జడ్పిటిసిలు, ముఖ్య నాయకులు,కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

శతశాతం ఫలితాల సాధనే లక్ష్యం కావాలి

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలు/కళాశాలల్లో పదో తరగతి, ఇంటర్మీడియట్లో శతశాతం ఫలితాల సాధనే లక్ష్యం కావాలని జిల్లా గురుకుల విద్యాలయాల సంస్థ సమన్వయకర్త వై.యశోదలక్ష్మి అన్నారు. ఎచ్చెర్లలోని బాలికల గ రుకుల పాఠశాలలో జిల్లాలోని గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్స్, సబ్జెక్ట్ టీచర్లతో బుధవారం వర్క్షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తరగతి గదిలో విద్యార్థుల అభ్యసన స్థాయి ఆధారంగా బోధించాలన్నారు. ఇప్పటికే నిష్ణాత లైన వారిచే విద్యార్థుల కోసం స్టడీ మెటీరియల్ను రూపొందించామన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యస్థాయిని పెంచి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల, దుప్పలవలస గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్స్ ఎస్.పద్మజ, బి.బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్లర్స్,సివిల్ సప్లై అధికారులు తో ఎమ్మెల్యే ఎం జి ఆర్ సమావేశం

విశాలాంధ్ర-హిరమండలం/పాతపట్నం: బుధవారం పాతపట్నం టీడీపీ క్యాంప్ కార్యాలయంలో రైస్ మిల్లర్ అసోసియేషన్ సభ్యులు మరియు సివిల్ సప్లై అధికారులతో పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు (ఎంజీఆర్) సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటూ, రైతుల నుండి సేకరించిన ధాన్యానికి సకాలంలో కొనుగోలు చేసి, చెల్లింపులు వేగంగా జరపడం అత్యవసరం అని సూచించారు. రైతుల శ్రమకు నిజమైన విలువ లభించేందుకు ఎటువంటి ఆలస్యం లేకుండా, పూర్తిస్థాయి బాధ్యతతో పనిచేయాలని ఎమ్మెల్యే మిల్లర్లను, సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు.రైతుల సంక్షేమం కోసం తీసుకునే ప్రతి నిర్ణయం కఠినంగా అమలు చేయాలని, రైతులకు ఇబ్బంది కలిగే పరిస్థితులు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోనని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సమావేశంలో రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు, సభ్యులు మరియు సివిల్ సప్లై అధికారులు పాల్గొన్నారు.

మానవాళికి శుభదినం..క్రీస్తు జన్మదినం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ప్రపంచ మానవాళికి శుభదినం క్రీస్తు జన్మదినం అని జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ చైర్మన్ డాక్టర్ డి ఎస్ వి ఎస్ కుమార్ స్పష్టం చేశారు. బుధవారం క్రైస్ట్ ఇవాంజికల్ ఫెలోషిప్ చర్చిలో జరిగిన క్రిస్మస్ ఆరాధనలో ఆయన మాట్లాడుతూ క్రైస్తవులతో పాటు, క్రైస్తవేతరులు జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని వివరించారు. క్రైస్తవ్యం మతం కాదని మార్గమని స్పష్టం చేశారు. ఎస్ ఎం యు పి ఎఫ్ అధ్యక్షులు రెవ. డాక్టర్ కే దానియల్ అధ్యక్షతన, ఎలోహిం ప్రేయర్, గాస్పల్ టీం కన్వీనర్ రెవ. సురేష్ ఐజక్ ఆధ్వర్యంలో క్రిస్మస్ ఆరాధన ఘనంగా జరిపారు. గౌరవ అతిథులుగా రెవ. జోసెఫ్ డేనియల్ గోడి, బిషప్ వి జాషువా, శ్రీకాకుళం ఎమ్మెల్యే సతీమణి గొండు స్వాతి హాజరై క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు. కేక్ కటింగ్ నిర్వహించారు. చివరిగా క్రిస్మస్ సందేశాన్ని అందించిన బిషప్ డాక్టర్ డిఎస్ విఎస్ కుమార్ మరియు అతిథులకు ఎలోహిం టీం సభ్యులు, దైవసేవకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దైవ సేవకులు బ్రదర్. రమేష్, సిహెచ్ ప్రభుదాస్, డాక్టర్ భవిరి రమణ, డాక్టర్ ఉమ, పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.

పలాసలో కేంద్రీయ విద్యాలయ తరగతులు ప్రారంభం

విశాలాంధ్ర - పలాస : పలాసలో కేంద్రీయ విద్యాలయ తరగతులు ప్రారంభించేందుకు కేంద్ర బృందం బుధవారం పలాస కు రావడంతో తాత్కాలిక భవనమైన పలాస రైల్వే పాఠశాలను బృందం సభ్యులతో కలిసి పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పరిశీలించారు. ప్రస్తుతానికి ఏప్రిల్ 2026 నుంచి తాత్కాలిక భవనంలో కేంద్రీయ విద్యాలయ తరగతులు ప్రారంభమవుతాయని, మరో రెండేళ్లలో కేంద్రీయ విద్యాలయ నూతన భవనం నిర్మాణానికి పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. పలాసలో కేంద్రీయ విద్యాలయ ఏర్పాటుకు కృషి చేసిన కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు ఈసందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

నిర్వాసిత కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

రూ. 7.66 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు నిర్మాణ పనులకు శంకుస్థాపన

ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర-పలాస: వైకాపా ప్రభుత్వం అప్ షోర్ రిజర్వాయర్ నిర్వాసితుల కాలనీలో మౌలిక వసతులు కల్పించడంలో వైఫల్యం చెందిందని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. బుధవారం ఆప్ షోర్ రిజర్వాయర్ నిర్వాసితుల కాలనీలో రూ. 7.66 కోట్ల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గౌతు శిరీష శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వం హయాంలో నిర్వాసితులకు ఇచ్చిన కాలనీలలో మౌలిక వసతులను వైకాపా ప్రభుత్వం కల్పించకుండా, వారి సమస్యలను విస్మరించిందని, తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్ అండ్ ఆర్ కాలనీల్లో మౌలిక వసతులపై దృష్టి సారించామని ఎమ్మెల్యే శిరీష స్పష్టం చేసారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సరుబుజ్జిలి పి.ఆర్. వైన్స్ సీజ్

విశాలాంధ్ర - సరుబుజ్జిలి : సరుబుజ్జిలి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న పి ఆర్ వైన్స్ లైసెన్స్ నెంబర్ పి.ఆర్ -ఎల్.ఐ.సి -ఎస్.ఎల్. నెం. ఎస్.కే. ఎల్/44, ఎల్.సి. 41/2024-26 షాపు, బుధవారం జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ శ్రీకాకుళం వారు షాపును సీజ్ చేయమని ఉత్తర్వులు జారీ చేశారు. ఆయా ఉత్తర్వుల ప్రకారం ఆమదాలవలస ఎక్సైజ్ అండ్ ప్రొఫెషన్ అధికారి కుమార్ వారి బృందం బుధవారం షాపును సీజ్ చేశారు. ఇటీవల ఈ వైన్ షాపులో కల్తీ మద్యం విక్రయిస్తు పట్టుబడ్డారు. జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొబిషన్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు షాపుపై దాడులు చేసి పట్టుకోవడం జరిగింది. కేసు నమోదు చేసిన ఆమదాలవలస ఎక్సైజ్ అధికారులు నిర్వాహకులను అరెస్టు చేసి రిమాండ్ కూడా తరలించడం జరిగింది. ప్రభుత్వ దుకాణంలో కల్తీ మద్యం పట్టుబడి రూల్ నెంబర్ 37 కేసు నంబర్ 132/2025, తేదీ 28/11/2025. పట్టుబడిన కల్తీ మద్యం 10. 88 లీటర్లు గా నమోదయింది. ఎక్సజ్ యాక్ట్ సెక్షన్ 34,36,37, రూల్ 35, 42 సబ్‌రూల్ 3 లైసెన్స్ షరతులకు విరుద్ధంగా మద్యం షాపు నడపడంచే దీనిపై జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొబిన్షన్ దర్యాప్తు అనంతరం ఆముదలవలస ఎక్సైజ్ ఎస్సై కుమార్ సిబ్బంది బుధవారం వైన్ షాప్ వద్దకు చేరుకొని షాపులో తనిఖీలు నిర్వహించిన అనంతరం ఎస్సై కుమార్ మాట్లాడుతూ స్టాకు మొత్తం లెక్కింపు చేశామని పై అధికారుల ఆదేశాల మేరకు షాప్ సీజ్ చేసినట్టు తెలియపరిచారు.

గూనపాలేం మంగువారితోటలలో ముక్తిభారత్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: బుధవారం పాతగూనపాలేం, మంగువారితోటలో వివాహ ముక్తిభారత్, వందరోజులు కెంపెయిన్‌లో భాగంగా ఎస్‌హెచ్‌జీ గ్రూపు సభ్యులతో ఆర్‌పీ ఆధ్వర్యంలో సూపర్‌వైజర్ బి. యోగేశ్వరమ్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్న వయస్సులో పెళ్లిళ్లు జరిపిస్తే కలిగే నష్టాల గూరించి వివరిస్తూ 1098కు కాల్ చేయాలని తెలియజేశారు. ఎమర్జెన్సీ నెంబర్స్ 112, 100, 108, 1098, 181 నెంబర్స్ గురించి వివరించారు. పరిశుభ్రత గూర్చి వ్యక్తిగత పరిశుభ్రత గురించి.. కాలువలు, పార్కులు, ఇంటి శు భ్రత గురించి వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రత గురించి నెలసరి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పీ జ్యోతి, ఎస్‌హెచ్‌జీ మెంబర్స్, అండ్ టీచర్స్ టి. రాజేశ్వరి, బి. ఆదిలక్ష్మి, ఇందుమతి, హైమారత్నం, రత్నలక్ష్మి, జయలక్ష్మి, హెల్పర్స్ నాగమణి, పావని లు హాజరయ్యారు.

గర్భిణీలకు సత్యసాయి అన్నప్రసాదం

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: ఎచ్చెర్ల పీహెచ్సీలో ప్రధానమంత్రి మాతృత్వ అభియాన్లో భాగంగా ప్రత్యేక పరీక్షలకు హాజరైన గర్భిణీలకు శ్రీ సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు బుధవారం అన్నప్రసాదం అందజేశారు. స్థానిక పీహెచ్సీ వైద్యులు డాక్టర్ గంగా ప్రియ దర్శిని, ఎం.ఉషశ్రీలు గర్భిణీలకు పరీక్షలను నిర్వహించి మందులను పంపిణీ చేశారు. జెమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో గర్భిణీలకు ఉచితంగా స్కానింగ్, బీపీ, డయాబెటిక్ పరీక్షలు నిర్వహించారు. సత్యసాయి సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు రఘుపాత్రుని ల క్ష్మణరావు, జిల్లా అధ్యక్షుడు ఎస్. రామచంద్రరావు, సీహెచ్వో బి.రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.